**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27.04.2018.**

# రహదారి భద్రతా వారోత్సవాలు-2018

## *ట్రాఫిక్ నిబంధలన గురించి అవగాహన కలిగించిన విజయవాడ నగర పోలీసులు*

సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై ప్రజలకు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలు, మరియు పాఠశాలల విద్యార్ధినీ విద్యార్థులకు, ఆటో, లారీ మరియు ఆర్.టి.సి. డ్రైవర్‌లకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం రహదారి భద్రతా వారోత్సవాలు జరుగుతున్న విషయం విధితమే.

ప్రపంచంలోని అధ్యాయనాలను పరిశీలిస్తే ఎక్కువ శాతం ట్రాఫిక్ నిబంధలు పాటించకపోడం, మానవతప్పిదాల వలన రహదారి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్న విషయం ప్రజలు గ్రహించి తమకు తాము అవగాహన, అలోచనతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డుపై వెళ్ళే క్రమంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే తప్పకుండా ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పడతాయి. రోడ్డుపై ప్రయాణించే సమయంలో ప్రమాదం జరగదనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను అరికట్టాలి. ప్రమాదాలు జరిగిన అనంతరం బాధ పడేకంటె, ముందుగానే సురక్షిత డ్రైవింగ్ మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించాలి.

రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు వాహన చోధకులకు మరియు ప్రజలకు ట్రాఫిక్ పట్ల అవగాహన కలిగించడం ద్వారా ట్రాఫిక్ నియమాలు పాటించి క్రమశిక్షణ తీసుకురావాలనే ప్రయత్నంగా ది.27.04.2018న మొగల్‌రాజుపురం సిద్ధార్ధ కళాశాల కూడలి మరియు బందర్‌రోడ్డు నందు ఆర్.టి.ఏ. కూడలి వద్ద విజయవాడ ట్రాఫిక్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది రహదారి భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించే వాహనచోధకులను ఆపి, హెల్మెట్ ఆవశ్యకత గురించి అవగాహన కలిగించడంతో పాటు హెల్మెట్ ధరించి ప్రయాణించే వాహనచోదకులకు గులాబీ పూలను అందించి అభినందించడం జరిగింది. అలాగే సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, సీట్‌బెల్ట్ లేకపోవడం తదితర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘటనలకు సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శించడం ద్వారా మరియు కరపత్రాలను అందించి వాహనచోధకులకు అవగాహన కలిగించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాద రావు గారు, ట్రాఫిక్ ఎ.డి.సి.పి శ్రీ టి.వి.నాగరాజు గారు, ట్రాఫిక్ ఏ.సి.పిలు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది, వీడు ఆర్గనైజేషన్ అధ్యక్షులు శ్రీ వాసు గారు మరియు ట్రాఫిక్ వార్డెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

-- xx --